క్లుప్తంగా

డ్రిప్పు సామగ్రికి నిప్పు



కాలిపోయిన డ్రిప్ పైపులు, పత్తి

కృష్ణగిరి: మండల పరిధిలోని కోయిలకొండ గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పొలంలో ఉన్న డ్రిప్పు పైపులకు నిప్పుపెట్టారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ తలారి కృష్ణయ్య సోదరుడు తలారి రాముడుకు చెందిన 5 ఎకరాల్లో ఉపయోగించే డ్రిప్పు పైపులను చుట్టి పొలంలోనే ఒకచోట ఉంచారు. అక్కడే ఆరు క్వింటాళ్ల పత్తి సైతం ఉంచారు. రోజు మాదిరిగానే ఉదయం పొలానికి వెళ్లి చూడగా పత్తిలో నుంచి పొగ రావడం గమనించి పరిశీలించగా అప్పటికే డ్రిప్పు పైపులు, పత్తి కాలిపోయాయి. తెల్లవారుజామున వర్షం పడడంతో పక్కనే ఉన్న మేత వాములకు ప్రమాదం తప్పినట్లు గుర్తించాడు. రూ.70వేల దాకా నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

దాడులకు దిగిన టీడీపీ

ఓర్వకల్లు: మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడ్డారు. పూడిచెర్ల, హుసేనాపురం, హెచ్.కొట్టాల, శకునాల, నన్నూరు గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై భౌతిక దాడులకు దిగారు. వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు స్వల్పంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న సీఐ కిరణ్‌కుమార్, ఎస్‌ఐ రాజారెడ్డి సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలాలకు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. దాడులకు పాల్పడిన వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ రాజారెడ్డి తెలిపారు.

వెల్దుర్తి మండలంలో 83.30 శాతం పోలింగ్



బోగోలులో 8 గంటల సమయంలో ఓటింగ్ జరుగుతున్న దృశ్యం

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండలంలో 83.30 శాతం పోలింగ్ నమోదైంది. బోగోలు, రామళ్లకోట, పుల్లగుమ్మిలలో పోలింగ్ ఆలస్యం కావడంతో రాత్రి 9 గంటలకు పోలింగ్ పూర్తయింది. బోగోలులో ఊహించని విధంగా మండలంలోనే అధిక శాతం (92.87శాతం) పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 58 బూత్‌లలో 50,956 మంది ఓటర్లు ఉండగా 42,451 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో అతి తక్కువగా వెల్దుర్తి పట్టణంలోని 212 బూత్‌లో 62.86 శాతం నమోదైంది. గత 2019 ఎన్నికలలో మండలంలో 47,703 మంది ఓటర్లు ఉండగా 38,399 మంది ఓటు హక్కు వినిగించుకోగా నాడు 81.57 శాతం నమోదు కాగా నేటి ఎన్నికలలో 1.73 శాతం ఓటర్లు అధికంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుత ఎన్నికలలో మండల కేంద్రం వెల్దుర్తి పట్టణంలో 13 బూత్‌లలో 12,903 ఓటర్లు ఉండగా పోలింగ్‌లో 9,496 మంది తమ ఓటును వినియోగించుకున్నారు.

రెచ్చిపోయిన టీడీపీ నాయకులు

డోన్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీడీపీ నాయకులు రెచ్చిపోయారు. ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు జరగాలని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమ్యమనం పాటిస్తుంటే టీడీపీ నాయకులతో పాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అడుగడుగునా వెస్సార్‌సీపీ ఏజెంట్లను, వైఎస్సార్‌సీపీ నాయకులను బెదిరిస్తూ వచ్చారు. పోలింగ్ ముగిశాక మీ కథ ముగిస్తానంటూ ఒక మహిళా కౌన్సిలర్, ఆమె భర్తను నారాయణ స్కూల్ వద్ద అందరి ఎదుటనే కోట్ల సుజాతమ్మ వేలెత్తి చూపిస్తూ బెదిరించడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు. కొంతమంది వైఎస్సార్‌సీపీ నాయకులు ఆమెను చూసి మొఖం చాటేయాల్సిన పరిస్థితి నెలకొంది.

మార్కెట్‌యార్డు చైర్మన్ వితండవాదన

డోన్: ప్యాపిలి పట్టణంలోని ఒక పోలింగ్ బూత్ వద్ద ఇటీవల వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరిన మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణ మూర్తి బహిరంగంగానే ఓటర్లను ప్రలోభపెడుతూ పోలీసుల కంటపడ్డారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ జగదీశ్వర రెడ్డి ఆయన్ను వారించడంతో వాగ్వివాదానికి దిగాడు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించకూడదని, దూరంగా వెళ్లాలని కోరినా కూడా ఆయన పోలీసులను ఏ మాత్రం లెక్కచేయకుండా అసభ్య పదజాలంతో దూషించినట్లు తెలిసింది. కొంతమంది పోలీసుల జోక్యంతో సద్దుమనిగినా గొడవను మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తిరిగి లేవనెత్తి శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

సి.బెళగల్‌లో వర్ష బీభత్సం

సి.బెళగల్: మండలంలో వర్షం బీభత్సం సృష్టించింది. సోమవారం తెల్లవారుజామున 2 గంటలకు మోస్తరుగా మొదలై క్రమంగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం 6 గంటల వరకు వర్షం కురవడంతో 70.6 మి.మీ వర్షపాతం నమోదైంది. కంబదహాల్ రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.



పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బారులు తీరిన మహిళా ఓటర్లు



ఆలూరులోని పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



కోతిరాళ్ల పోలింగ్ బూత్ వద్ద అస్వస్థతకు గురైన వృద్ధురాలు

జన జాతర

- ఓటేసేందుకు ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్
- పలు చోట్ల ఈవీఎంల మొరాయింపుతో ఆలస్యం
- ఉదయం మందకొడిగా ప్రారంభమై తర్వాత ఊపందుకున్న ఓటింగ్

ప్రజాస్వామ్య పండుగను పత్తికొండ, ఆలూరు నియోజకవర్గ ఓటర్లు అట్టహాసంగా నిర్వహించుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయడంతోపాటు తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో వాతావరణం చల్లబడటంతో ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. ఈవీఎంలు మొరాయించడంతో కొన్నిచోట్ల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం కాస్త మందకొడిగా సాగినా మధ్యాహ్నానికి వేగం పుంచుకుంది. అక్కడక్కడా చిన్నచిన్న సమస్యలు తప్ప ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగంతో పాటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వెల్దుర్తి మండలం రత్నపల్లెలో బారులు తీరిన ఓటర్లు



పెండేకల్లులో ఓటేసేందుకు వస్తున్న వృద్ధుడు



హుళేబీడులో ఓటేసేందుకు వృద్ధురాలిని తీసుకొస్తున్న దృశ్యం



కోయిలకొండలో ఓటు వేయించేందుకు వృద్ధుడిని మోసుకెళ్తున్న కుటుంబీకుడు



హాలహర్విలో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు

ఈవీఎంల మొరాయింపు

- ఆస్పరి మండలం ములుగుందం గ్రామంలోని 229 బూత్‌లో సాంకేతిక లోపం కారణంగా 11.30గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.
- హొళగుంద మండల కేంద్రంలోని 37 బూత్, పెద్ద గోనేహాల్ గ్రామంలోని 54 బూత్‌లో ఈవీఎంలు మొరాయించడంతో గంటన్నర ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమయ్యింది. తుగ్గలి మండలం జి.ఎర్రగుడి, పగిడిరాయి గ్రామాల్లో ఈవీఎం మొరాయించడంతో అరగంట పాటు ఓటింగ్ నిలిచిపోయింది.
- దేవనకొండ మండలం బేతపల్లిలోని పోలింగ్ కేంద్రం 292లో ఈవీఎం బ్యాటరీ అయిపోవడంతో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య పోలింగ్ నిలిచిపోయింది.



హొళగుందలో ఈవీఎం పని చేయకపోవడంతో వేచివున్న ఓటర్లు

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు







ఓటు హక్కు వినియోగించుకున్న కంగాటి శ్రీదేవి కుటుంబం, బుసినె విరూపాక్షి, తెర్నేకల్లు సురేంద్రరెడ్డి

- వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు, ఇండియా కూటమి అభ్యర్థి పి.రామచంద్రయ్య పత్తికొండలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- కృష్ణగిరి మండలం చిట్యాల, తుగ్గలి మండలం బొందిమడుగుల, మారెళ్ల, ఎద్దులదొడ్డి, తుగ్గలి, జొన్నగిరి, మద్దికెర పోలింగ్ కేంద్రాలను వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి, ముక్కెళ్ల పోలింగ్ బూత్‌లను టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు, సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ రామచంద్రారెడ్డి ఎద్దులదొడ్డి, రామాపురం, జొన్నగిరి పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.
- హొళగుంద, కోగిలతోట, హాలహర్వి, గూళ్యం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి పరిశీలించారు. అనంతరం ఆయన చిప్పగిరిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- ఆస్పరి మండల కేంద్రంలో జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, కేడీసీసీ జిల్లా సభ్యుడు మూలింటి రాఘవేంద్ర, సర్పంచ్ రాధమ్మ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పొద్దుపోయినా కొనసాగిన పోలింగ్

- తుగ్గలి మండలం బొందిమడుగుల, ముక్కెళ్ల, మారెళ్ల గ్రామాల్లో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది.
- వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల్లో పోలింగ్ ప్రారంభానికి ముందు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో పోలింగ్ స్టేషన్ల ఆవరణలో నీరు నిలిచిపోయింది. షామియానాలు తడిచి, పడిపోయాయి.



దేవనకొండ మండలం కుంకనూరు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

చెదురుమదురు ఘటనలు

- ఆస్పరి మండలం కారుమంచిలోని 225 పోలింగ్ బూత్‌లో ఏపీఓ తిమ్మప్ప ఓ మహిళకు టీడీపీకి ఓటు వేయమని సైగ చేశాడని వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు పీఓకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆ పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. విషయాన్ని ఆర్‌ఓ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని సెక్టోరల్ అధికారి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.
- దేవనకొండలోని 260 బూత్‌లో టీడీపీ నాయకులు తమ మేనిఫెస్టోలోని 'సూపర్ సిక్స్' పథకాలతో ముద్రించిన ఓటరు స్లిప్పులు పంపిణీ చేయడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆందోళనకు దిగారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుసినె విరూపాక్షి అక్కడికి చేరుకుని ఆర్‌ఓకు ఫిర్యాదు చేశారు.
- టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంకుమార్ కోయిలకొండ పోలింగ్ బూత్‌ను పరిశీలించేందుకు రాగా అతని అనుచరులు అత్యుత్సాహంతో ఈలలు, కేకలు వేశారు. అక్కడకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చేరుకునేలోపు పోలీసులు రంగ ప్రవేశం చేసి చెదరగొట్టారు.
- వెల్దుర్తి మండలం మల్లెపల్లెలో పోలింగ్ ప్రారంభమైన సమయంలో ఇళ్ల వద్ద వైఎస్సార్‌సీపీ, టీడీపీ యువకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇద్దరు యువకులు గాయపడటంతో వారు పోలీసులను ఆశ్రయించారు. రామళ్లకోటలో ఏకంగా పోలింగ్ బూత్ ఎదుట టీడీపీలోని ఒక వర్గం నాయకుడు, మరో వర్గం నాయకుడిని చెప్పుతో కొట్టడం చర్చనీయాంశమైంది.



కారుమంచిలో ఏపీఓ తీరుకు నిరసనలో పోలింగ్ కేంద్రం వద్ద ధర్నాకు దిగిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



కృష్ణగిరి మండలం కంబాలపాడులో బారులు తీరిన ఓటర్లు



మద్దికెరలో బారులు తీరిన ఓటర్లు



చిప్పగిరి పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు

పుడమి పులకరించింది



బైన్‌దొడ్డి వద్ద పొంగిపొర్లుతున్న వంక

కోడుమూరు రూరల్: కోడుమూరులో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెలవారు జామున వరకు భారీ వర్షం కురిసింది. సుమారు 3 గంటల పాటు ఏకధాటిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఒట్టిపోయిన హంద్రీనదితో పాటు, వాగులు, వంకలు జలకళను సంతరించుకున్నాయి.

మద్దికెర మండలంలో భారీ వర్షం

మద్దికెర: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. 8 సె.మీ. వర్ష పాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. భారీ వర్షం కురవడంతో పొలాలు దున్నుకోవడానికి అనుకూలంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పొలాల్లో నిలిచిన నీరు

